# సిపిఐ(ఎం)కు ఓటెయ్యండి

**వామపక్షాల్ని బలపర్చండి**

# గుజరాత్ నమూనా వద్దే వద్దు...

16వ లోక్‌సభ ఎన్నికల ప్రచార కరపత్రం 2014

వాస్తవాల ముందు ఊకదంపుళ్ళ ఓటిమోత

గుజరాత్ సాధించిన అభివృద్ధి ఆధారంగా ఇవాళ దేశమంతటా మోడి నమూనాను విస్తరింపచెయ్యాలని చెబుతున్నారు. అయితే గుజరాత్ ముఖ్యమంత్రి మోడీ కార్పొరేట్ కంపెనీలకు, వారి బంధుబలగాలకు ఉదారంగా కట్టబెట్టిన రాయితీల ప్రాతిపదికనే అభివృద్ధిగా దేశాన్నంతా నమ్మింప చూస్తున్నారని తెలియజేసే సమాచారం విస్తృతంగా లభిస్తాఉంది. మోడి ఎవరెవరికి ఎన్ని వందల ఎకరాల భూమి కట్టబెట్టాడో ఈ పుస్తకం చివరన అనుబంధంగా చేర్చాం

తక్కువలో తక్కువగా లెక్క వేసినా ఈ లావాదేవీల మూలంగా రాష్ట్ర జనాభాకు లక్ష కోట్ల రూపాయల పైచిలుకు రాబడి నష్టం వాటిల్లిందని లెక్క తేలింది.

ఇది కేవలం అవినీతి సంబంధించిన అంశం మాత్రమే కాదు. గుజరాత్ అభివృద్ధి నమూనాయే అట్లా పడుగు పేకల్లా అల్లికకాబడ్డాయి. అక్కడితో కథ ముగియలేదు.

మోడీ బహిరంగ సభల్లో చేసే ఉపన్యాసాల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా మీకు కార్మికుల గురించిగానీ, కష్టజీవుల గురించి గానీ ప్రస్థావన విన్నట్లు గుర్తుందా? అలాంటి ప్రస్థావనే తీసుకురాడు మోడి.

దానికి కారణం వుంది.

మోడీ అభివృద్ధి నమూనా అంతా కార్మికశక్తిని చౌకగా దోచుకోవడం మీదే ఆధారపడి వుంది. గుజరాత్ గ్రామీణ ప్రాంతాల్లోకాని, పట్టణ ప్రాంతాల్లోకాని అతి తక్కువ వేతనాలు, అత్యల్ప నెలసరి వినిమయ వ్యయం మనకు కనబడుతుంది. అంటే గుజరాత్ అభివృద్ధి అంతా కార్మికుల కష్టజీవుల స్వేద రక్తాలను దోచుకోవడం మీదుగా

సాగింది. గుజరాత్ అటు పారిశ్రామికంగాను ఇటు వ్యవసాయ రంగంలోనూ అద్భుతమైన ప్రగతి సాధించిందని లెక్కలు చెబుతున్న వారే ఈ రెండు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు, ఆదాయాలు ఎందుకు పెరగడం లేదో మాటమాత్రంగానైనా ప్రస్తావించటల్లేదు.

ప్రత్యేకించి ఈ అభివృద్ధి పద ఘట్టనల కింద నలిగిపోతున్నవారు శ్రామిక మహిళలే.

గుజరాత్ తరహా అభివృద్ధి నమూనా అంటే విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై అత్యల్ప వ్యయానికి పరిమితం కావడం. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం వద్ద మిగులు నిధులు వున్నా ఈనాటికీ ఆ రాష్ట్రంలో పోషకాహారలేమినిగాని, వ్యాధులనిగానీ, నిరక్షరాస్యతను గానీ రూపుమాపలేకపోయింది. అందుకే గుజరాత్ రాష్ట్రం మోడీ పాలనలో సామాజిక సూచీలన్నింటా అదోముఖ ప్రయాణంలో వుంది. 'మా రాష్ట్రంలో నైపుణ్యం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తాం' అని ఊరూవాడా గొంతెత్తి చెబుతున్నాడు కానీ స్కూళ్ళ డ్రాపవుట్‌లు పెరిగిపోవడం గురించి, అధ్వాన్నస్థాయిలో వున్న నిరక్షరాస్యత రేటు గురించిగానీ పల్లెత్తు మాట చెప్పడు.

ఒక్కమాటలో చెప్పాలంటే గుజరాత్ సాధించిన అభివృద్ధి, అక్కడి కార్పొరేట్లు సంపాదించిన సూపర్ డూపర్ లాభాలు– ఆ రాష్ట్ర కార్మికుల, కష్టజీవుల రక్తమాంసాలు పిండి దోచుకుని దాచుకొని సాధించినదే. పన్నుల ద్వారా ఖజానాలో పోగుపడిన ఆదాయాన్ని కార్మికుల, సామాన్య ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపయోగించడానికి బదులుగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుంది మోడీ ప్రభుత్వం.

**అంకెలు అబద్ధాలు ఆడలేవు**

**గుజరాత్ ప్రజల ఆదాయాలు జాతీయ సగటు ఆదాయాల కన్నా తక్కువగా వున్నాయి. అవి మరింతగా దిగజారుతున్నాయి.**

పారిశ్రామికంగా, పట్టణీకరణ దిశగా ఎంతోకాలంగా అభివృద్ధి మార్గాన నడుస్తున్నదని చెబుతున్న మోడీ హయాంలోని గుజరాత్‌లో ప్రజల ఆదాయాలు, సంపాదనలు అత్యల్పస్థాయిలో వున్నాయి. తక్కువ ఆదాయాలు, వేతనాలు పొందే ప్రజల జీవన వ్యయం కూడా అత్యల్ప స్థాయిలోనే వున్నాయి. గుజరాత్ గ్రామీణ ప్రాంతాలలో

ప్రజలు రోజుకు 40 రూపాయలకన్నా తక్కువ వ్యయం చేసేవాళ్ళు 40 శాతంగా వుంటే, రోజుకి 75 రూపాయలకన్నా తక్కువ వ్యయం చేసేవాళ్ళను లెక్కతీస్తే 90 శాతంగా వున్నారు.

పట్టణ ప్రాంతాల్లో రోజుకు 55 రూపాయలు అంతకు తక్కువ వ్యయం చేసే ప్రజలు 50 శాతం కాగా రోజుకు 80 రూపాయలు ఖర్చు చేసేవారు 60 శాతంగా వున్నారు.

గుజరాత్‌లో పట్టణ ప్రాంతాల్లో నెలకు తలసరి ఆదాయం 2,472 రూపాయలు. ఇది జాతీయ సగటు 2,477 రూపాయల కన్నా కూడా తక్కువే. 17 రాష్ట్రాల తలసరి ఆదాయ సూచీలలో గుజరాత్ 2000 సంవత్సరంలో 4వ స్థానంలో వుండేది. 2012 నాటికి 8వ స్థానానికి దిగజారింది. ఇదే కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 7 నుండి 9వ స్థానానికి దిగజారింది.

*(నేషనల్ శాంపిల్ సర్వే 68/1.02,458)*

## ఫ్యాక్టరీ కార్మికులు

గుజరాత్ రాష్ట్రం పారిశ్రామికంగా విస్తరించినా అక్కడి ఫ్యాక్టరీ కార్మికులకు జార్ఖండ్, మహారాష్ట్రలలోని ఫ్యాక్టరీల కన్నా 30-40 శాతం తక్కువ వేతనాలు అందుతున్నాయి.

పారిశ్రామికవేత్తలకు భూమి కారుచౌకగా కట్టబెట్టి పన్ను రాయితీలు, సులభంగా బ్యాంకు రుణాలు, తక్కువ రేటుకు విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు కల్పించినా కార్మికుల వేతనాల్లో మెరుగుదల కల్పించడం లేదు.

2005-06, 2010-11 మధ్యకాలంలో గుజరాత్ ఫ్యాక్టరీ కార్మికుల వేతనాలు సాలీనా 9 శాతం పెరిగినా ఈ పెరుగుదల అస్సాం (13 శాతం), కర్ణాటక (12%), ఆంధ్రప్రదేశ్ (11%) కన్నా తక్కువ. గుజరాత్ కార్మికుడు ఆలిండియా సగటు కన్నా కేవలం 23 రూపాయలు ఎక్కువ వేతనం పొందుతున్నాడు.

*(ఆధారం : పారిశ్రామిక వార్షిక సర్వే 2010-11)*

గుజరాత్ రాష్ట్రంలో దేశంలోకల్లా తక్కువ వేతనాలు వున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల, రెగ్యులర్–క్యాజువల్ ఉద్యోగులు, స్త్రీ–పురుష కార్మికులు ఇలా ఏ తరగతుల వారీగా చూసినా మీకు ఈ తేడా కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఒక్క మినహాయింపు ఏంటంటే మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ యాక్ట్ (గ్రామీణ ఉపాధి పథకం) కింద మహిళా కార్మికులకు అందే దినసరి కూలి.

## రెగ్యులర్ ఉద్యోగుల సగటు దినసరి వేతనాలు

*(రూ॥లలో)*

| | గ్రామీణ ప్రాంతం | | పట్టణ ప్రాంతం | |
|---|---|---|---|---|
| | మగ | ఆడ | మగ | ఆడ |
| అలిండియా | 322.28 | 201.5 | 469.87 | 366.15 |
| గుజరాత్ | 286.69 | 173.13 | 326.34 | 271.86 |

**(ఆధారం ఎన్ఎస్ఎస్ఓ రిపోర్ట్ 554)**

## క్యాజువల్ ఉద్యోగుల సగటు దినసరి కూలి

*(రూ॥లలో)*

| | గ్రామీణ ప్రాంతం | | పట్టణ ప్రాంతం | |
|---|---|---|---|---|
| | మగ | ఆడ | మగ | ఆడ |
| అలిండియా | 149.32 | 103.28 | 182.04 | 110.62 |
| గుజరాత్ | 115.77 | 104.96 | 160.64 | 88.84 |

**(ఆధారం ఎన్ఎస్ఎస్ఓ రిపోర్ట్ 554)**

## వ్యవసాయ కార్మికుల సగటు దినసరి కూలి

*(రూ॥లలో)*

| | దుక్కిపని | నాటు వెయ్యడం | కలుపు తీత | కోతలు | నూర్పిళ్లు | అన్‌స్కిల్డ్ లేబర్ |
|---|---|---|---|---|---|---|
| అలిండియా | 230 | 199 | 178 | 199 | 186 | 192 |
| గుజరాత్ | 166 | 142 | 129 | 136 | 122 | 129 |

**(ఆధారం లేబర్ బ్యూరో అక్టోబర్ 2013)**

కార్మికుల జీతభత్యాలు మరీ ముఖ్యంగా శ్రామిక మహిళల జీతభత్యాలు యు.పి.ఎ పాలనలోనే అధ్వాన్నంగా వున్నాయి. రేపు మోడీ పాలనే వస్తే పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాబట్టి మోడీ తరహా అభివృద్ధి నమూనా పేరిట దేశవ్యాప్తంగా తీసుకురాదలచిన విధానాలను కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలి.

## ఉపాధి రహిత అభివృద్ధి

యువతరం సమస్యలు తీర్చడానికి తన దగ్గర మంత్రదండం వుందంటున్నాడు మోడీ. కానీ ఆ మంత్రదండంతో గుజరాత్‌లోని నిరుద్యోగ యువతరానికి ఉపాధి ఉద్యోగావకాశాలు మోడీ ఎందుకు కల్పించలేకపోయాడనేది మనం వేసుకోవాల్సిన ప్రశ్న.

వాస్తవానికి గుజరాత్‌లో **ఉపాధి వృద్ధిరేటు మిగిలిన రాష్ట్రాల్లోకన్నా చాలా నత్తనడకన సాగుతున్నది. మహిళల విషయంలో అయితే ఈ వృద్ధిరేటు అధోముఖ పతనం దిశగా నడుస్తా వుంది. కాబట్టి మోడీ అభివృద్ధి నమూనాను స్వాగతించడమంటే ఉపాధి రహిత అభివృద్ధిని తలకెత్తుకోవడమే.**

2001-11 మధ్య దశాబ్దకాలంలో దేశవ్యాప్తంగా కార్మికుల సంఖ్య పెరుగుదల 1.2 శాతం కాగా గుజరాత్‌లో 0.4 శాతంగా వుంది. అదే శ్రామిక మహిళల విషయంలో దేశవ్యాపిత సగటు పెరుగుదల 1 శాతం కాగా గుజరాత్‌లో ఉన్నదానికన్నా 1 శాతం తగ్గిపోయారు.

2001-11 మధ్యకాలంలో జనాభా పెరుగుదలను పరిగణనలోకి తీసుకొని ఈ అంకెలను, శాతాలను సరిచూస్తే జాతీయంగా కార్మికుల సంఖ్య 2.1 శాతం పెరగ్గా, గుజరాత్‌లో 2.8 శాతం తగ్గిపోయారు.

ఉపాధి కోసం ఎంతో ఆశగా ఎదురుచూసే కార్మికవర్గ యువతరం, గుజరాత్‌లో ఏమీ చెయ్యలేకపోయిన గుజరాత్ నమూనా, దేశంలో కూడ యుపిఏ కంటే భిన్నంగా ఏమీ చేయలేదని గుర్తించాలి.

## ప్రభుత్వ నిధులు ఎక్కడికి పోతున్నాయి?

కార్పొరేట్ రంగానికి విపరీతమైన రాయితీలు కుమ్మరించిన గుజరాత్ ప్రభుత్వం, విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపరచటానికి కొత్తగా నిధులు ఖర్చు చెయ్యలేదు. ఇక్కడ మాత్రం మన్మోహన్ 'మోడల్'ని అనుసరించి సామాజిక రంగాలకు కేటాయింపుల్లో కోత పెట్టడం, ప్రైవేటీకరణకు ఎగబడడంలో ఏమాత్రం తీసిపోలేదు. ఖరీదైన స్కూళ్ళు, కాలేజీలు, ఆసుపత్రులకు గుజరాత్ భూలోక స్వర్గంగా మారింది. ఇవన్నీ ప్రైవేటు యాజమాన్యాల్లో నడుదస్తున్నాయి. 17 ప్రధాన రాష్ట్రాల లెక్కదీస్తే విద్యమీద ఖర్చులో గుజరాత్‌ది 14వ స్థానం.

## విద్య కోసం నిధులు లేవు

గుజరాత్‌లో మోడీ పదేళ్ళ పాలనలో ప్రభుత్వం వ్యయంలో విద్యకు కేటాయించింది 13.2 శాతం. ఇది అఖిలభారత సగటు 14.8 శాతం కన్నా తక్కువ.

*(ఆధారం : రిజర్వ్ బ్యాంక్)*

1 నుండి 10వ తరగతి వరకు స్కూల్ డ్రాపవుట్లు గుజరాత్‌లో 58 శాతంగా వుంది. ఇది ఆలిండియా సగటు 49 శాతం కన్నా చాలా పెచ్చు.

కానీ మోడీనేమో 'నాలెడ్జ్ ఎకానమీ' (విజ్ఞాన ఆర్థికవ్యవస్థ) అంటూ తియ్యటి కబుర్లు చెబుతుంటాడు. ఉన్నత విద్యాభ్యాసంలో ఎన్‌రోల్‌మెంట్ 18 శాతంగా వుంది. ఇది గుజరాత్. ఆలిండియా సగటు 20 శాతం కన్నా తక్కువ. ఇక గిరిజనులలో పరిస్థితి మరీ ఘోరం ఆలిండియా సగటే 10.8 శాతంగా వుంటే గుజరాత్‌లో మరింత అధమంగా 9.7 శాతంగా వుంది.

*(ఆధారం : మానవ వనరుల మంత్రిత్వశాఖ విద్యా విషయక గణాంకాలు 2010-11)*

## ఆరోగ్య రంగానికి నిధులు లేవు.

గుజరాత్ రాష్ట్రంలో ఆరోగ్యరంగం పనితీరూ అధ్వాన్నంగానే వుంది. 17 ప్రధాన రాష్ట్రాల పనితీరులో గుజరాత్‌ది చివరాఖరి 16వ స్థానం. ఆరోగ్యరంగంపై మిగిలిన రాష్ట్రాలు ప్రభుత్వ హయాంలో 4 శాతం ఖర్చు చేస్తే గుజరాత్ 3.4 శాతం మాత్రమే ఖర్చు బెట్టింది.

*(ఆధారం : రిజర్వ్‌బ్యాంక్)*

పర్యవసానంగా నవజాత శిశు మరణాల రేటు, గర్భిణీలలో పోషకాహారలేమి, సాధారణ ప్రజానీకంలో కూడా పోషకాహార లేమి సమస్యలు గుజరాత్ రాష్ట్రంలోనే అత్యధికంగా నమోదయ్యాయి.

## గుజరాత్ నమూనా ఈ దేశానికి వద్దే వద్దు...

అందుకే గుజరాత్ నమూనాని దేశం మొత్తంమీద రుద్దేందుకు సాగే ప్రయత్నాలను భారత కార్మికవర్గం ఏమాత్రం అంగీకరించజాలదు.

మోడీ 'అభివృద్ధి తారక మంత్ర రాముడు', 'నిర్ణయాత్మక నాయకుడు' అంటూ కోట్లాది రూపాయల వ్యయంతో చేస్తున్న ప్రచారంలో ఆ అభివృద్ధి ఎవరికోసం ఉద్దేశించినది,

ఎవరికోసం నిర్ణయాత్మక నాయకుడిగా పనిచేస్తున్నాడనే ప్రశ్నలు రానీకుండా జాగ్రత్త పడుతున్నారు.

ఇప్పటిదాకా మనం పరిశీలించినవన్నీ అధికారిక గణాంకాలే. గుజరాత్ సాధించిన 'అభివృద్ధి' అంతా ఆ రాష్ట్ర కార్మికవర్గం కష్టజీవుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి సాధించినదే.

**కాబట్టి కార్మిక, ఉద్యోగి వ్యతిరేక**
**గుజరాత్ నమూనాని తిరస్కరించండి...**
**బి.జె.పి.- యు.పి.ఎ.లకు**
**ప్రజానుకూల ప్రత్యామ్నాయం కోసం**
**సి.పి.ఎం.కు ఓటు వెయ్యండి**
**వామపక్షాలను బలపరచండి**

## అనుబంధం

## గుజరాత్‌లో భూ భాగోతాలు

### ముంద్రాపోర్ట్, సెజ్ : అదానీకి కట్టబెట్టడానికి 10,000 కోట్ల రూపాయల పందేరం.

ముంద్రా పోర్ట్, ముంద్రా సెజ్‌ల ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం 2003-04 సంవత్సరంలో అత్యంత శక్తివంతమైన అదానీ గ్రూప్‌కు 6,700 హెక్టార్ల భూమి కేటాయించింది. ఇందుకోసం రైతులనుండి వేలాది ఎకరాల భూములు లాక్కుని అదానీ గ్రూప్‌కు కట్టబెట్టింది. ఎక్కువలో ఎక్కువ భూమి చదరపు మీటరుకు 10 రూపాయలు చొప్పున ఇంకొంత భూమి చదరపు మీటరుకు కేవలం 1 రూపాయి చొప్పున, మరికొంత 32 రూపాయలు చొప్పున కారుచౌకగా అమ్మేసింది. అదే భూమిని అదానీ గ్రూపు

రోడ్డువేసి ప్లాట్లుగా సబ్ ప్లాన్‌గా మార్చి అనేక రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలకు చదరపు మీటరకు వేలాది రూపాయల ధరకు అమ్మింది. ఈ భాగోతంలో రాష్ట్ర ఖజానాకు 10,000 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని అంచనా.

## అదాని పవర్ లిమిటెడ్: అదానికి మరో భారీ నజరానా

అదానీ కంపెనీ ఉత్పత్తి చేసే విద్యుత్ కొనుగోలు మూలంగా సామాన్య ప్రజానీకం మీద భారం పడుతుందని తెలిసి కూడా మోడీ ప్రభుత్వం అడ్డదోవన ఆ కంపెనీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది.

2006లో గుజరాత్ తీవ్రమైన విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న నేపథ్యంలో గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ 3,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రైవేటు కంపెనీలనుండి టెండర్లు పిలిచింది. అదాని గ్రూప్‌తో ఒక్కటి 1000 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్లు నెలకొల్పేదానికి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది. యూనిట్ ఒకటికి రూ. 2.89 చొప్పున, మరొక దానినుండి యూనిట్ ఒకటికి రూ. 2.35 చొప్పున చెల్లించడానికి అంగీకరించింది. ఈ ఒప్పందం మీద సంతకం చెయ్యడానికి ముందు కోస్టల్ గుజరాత్ పవర్ ప్రాజెక్టుతో యూనిట్ 2.26 రూపాయలకే విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది.

అంటే అదానీ గ్రూప్‌కు అప్పనంగా యూనిట్ విద్యుత్‌కు 63 పైసలు హెచ్చించి ఒప్పందం రాసింది. అదానీ పవర్ ప్రాజెక్టులు 2011లో 7,000 మిలియన్ యూనిట్లు, 2012లో 14,393 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను అమ్మాయి తద్వారా వరుసగా 441 కోట్ల రూపాయలు, 906 కోట్ల రూపాయలు గాలివాటున పోగేసుకున్నాయి. సామాన్య వినియోగదారులనుండి మొత్తం 1347 కోట్ల రూపాయలు గోళ్ళూడగొట్టి వసూలు చేసి అదాని గ్రూపుకు కట్టబెట్టింది మోడీ ప్రభుత్వం.

## కార్పొరేట్ల స్వర్గంలో ప్రేమ పూర్వక ఒప్పందాలు

ఎస్సార్ గ్రూప్ ఆఫ్ కంపెనీలు, టాటా టెలికాం కంపెనీ 2జి స్కామ్‌లో ప్రమేయం వున్న కంపెనీలు. మోడీ ఈ రెండు కంపెనీలతో ప్రేమపూర్వక ఒప్పందాలు చేసుకున్నాడు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్‌లోను, నోటిఫైడ్ అటవీ ప్రాంతంలోనూ వున్న 2,07,60,000 చదరపు మీటర్ల భూభాగాన్ని కట్టబెట్టింది. వాస్తవానికి ఈ భూమిలో ఎలాంటి అభివృద్ధి

కార్యకలాపాలూ చేపట్టరాదని సుప్రీంకోర్టు నిషేధం విధించింది. ఈ కేటాయింపులపై అటవీశాఖ డిప్యూటీ కన్జర్వేటర్ ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1977 క్రింద ఒక కంప్లైంట్ వేశాడు. (ఫారెస్ట్ అఫెన్స్ క్రైం 11 నెం. జడ్ ఆఫ్ 2006) ఇలాంటివే మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. మోడీ ప్రభుత్వం 20 లక్షల జర్మానా చెల్లింపుతో ఆ భూమిని యధావిధిగా ఆ రెండు కంపెనీలకూ కట్టబెట్టింది. ఈ ప్రాంతంలో అనధికార కట్టడాలను తొలగించాలని, ఆ భూముల్ని తిరిగి అటవీశాఖకు అప్పగించాలని ఇచ్చిన ఆదేశాలను మోడీ ప్రభుత్వం నీరుకార్చేసింది. ఈ రోజుకీ ఎస్సార్ కంపెనీ ఆ భూముల్ని యధేచ్ఛగా తన ఆధీనంలో వుంచుకొని వాడుకుంటుంది. ఈ భూమి మార్కెట్ విలువ చదరపు మీటరుకు 3,000 రూపాయలుగా వుంది. అంటే దాదాపు 6,228 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని మోడీ సర్కారు ఆ కంపెనీకి ధారాదత్తం చేసింది. పర్యావరణానికి జరిగే నష్టం అదనం.

నానో కార్ల ఫ్యాక్టరీని బెంగాల్ నుండి గుజరాత్‌కు రప్పించడానికి మోడీ ప్రభుత్వం 33,000 కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చింది. ఇదిగాక పరిసరాల భూముల్లోని రైతులకు వ్యవసాయానికి అవసరమైన సాగునీరు చేదుకునేందుకు లేకుండా భూగర్భ జలాల వాడకం మొత్తాన్ని టాటా కంపెనీకి కట్టబెట్టింది.

అలాగే సూరత్‌లో 108 ఏండ్ల చరిత్ర కలిగిన నవసారి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి గల భూమిని ఛాత్రాలా ఇండియా హోటల్ కంపెనీకి ఏడు నక్షత్రాల హోటల్ కట్టడానికి ఒప్పచెప్పింది. మార్కెట్‌లో చదరపు మీటరు ధర లక్ష రూపాయల పైచిలుకు పలుకుతున్న ఆ భూమిని కేవలం 15,000 రూపాయలకు ధారాదత్తం చేసింది. వ్యవహారం సుప్రీం కోర్టు దృష్టికి పోవడంతో ఆ ధరను 35,000 రూపాయలకు పెంచింది. అయినప్పటికీ ఈ 'డీల్'లో రాష్ట్ర ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది.

యల్ అండ్ టి కంపెనీకి హజారియా, సూరత్‌లలో పారిశ్రామిక వాడలలో 8,00,000 చదరపు మీటర్ల భూమిని వేలంపాట లేకుండానే చదరపు మీటరు ఒక్క రూపాయి రేటుకి రాసిచ్చేసింది. మార్కెట్‌లో చదరపు మీటరు ధర 3,500 రూపాయలుగా వుంది. ఆ రకంగా ఎన్ని వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందో లెక్క వేసుకోండి.

2003లో 'సుజలాం సుఫలాం యోజనా' పేరిట ఉత్తర గుజరాత్ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించే పథకానికి మోడీ ప్రభుత్వం 6237.33 కోట్ల రతూపాయల స్కీం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖ అయిన గుజరాత్ వాటర్ రిసోర్స్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు 2063 కోట్ల రూపాయల కిమ్మత్తు చేసే పనులు కేటాయించింది. డిసెంబర్ 2005 నాటికి పూర్తి కావల్సిన ఈ పనులు 2008 నాటికి కూడా 1127.64 కోట్ల రూపాయల పనుల మేరకే జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ పనుల్లో జాప్యం మూలాన ఐతేనేమీ అవినీతి మూలంగా ఐతేనేమి 500 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని లెక్కతేల్చింది. ఈ పథకంలో మొత్తం 1700 కోట్ల రూపాయల మేరకు అవకతవకలు జరిగినట్లు సమాచార హక్కు చట్టం కింద వెల్లడయ్యింది. మోడీ ప్రభుత్వం 'కాగ్' నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టకుండా అప్రజాస్వామికంగా నిరంకుశ రీతితో అడ్డుకుంది. ఇంతకన్నా ప్రజాస్వామ్య పరిహాసం ఇంకోటి వుంటుందా! మోడీ గొప్పగా చెప్పుకునే ఈ పథకంలో పారిన అవినీతిని కాగ్ ఎండగట్టిన విషయాన్ని మోడీ కప్పిపెడుతున్నారు.

## సిపిఐ(ఎం)కు ఓటెయ్యండి,

## వామపక్షాల్ని బలపర్చండి.


**వెల :₹ 2/-** **ప్రతులు : 10,000**

**ప్రచురణ కర్త :**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తరపున**
**జె. జయరాం, హౌస్ నెం. 1-1-60/2, యం.బి.భవన్,**
**ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, ముషీరాబాదు, హైదరాబాద్ -20**